సుభాష్‌నగర్‌లో వరుస దొంగతనాలు

రూ.8 లక్షల విలువజేసే సొత్తు చోరీ

పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో దొంగల హల్‌చల్

100కు సమాచారమిచ్చినా నో రెస్పాన్స్..!

స్వయంగా రంగంలోకి దిగిన స్థానికులు

నేరస్తుడిని పట్టుకొని పోలీసులకు అప్పగింత

కుత్బుల్లాపూర్, జూలై 2: వరుస దొంగతనాలతో పేట్ బషీరాబాద్ వాసులు బెంబేలెత్తిపోతున్నారు. సుభాష్‌నగర్ డివిజన్‌లో రెండు గోదాంలో వరుస దొంగతనాలు జరగగా.. దొంగలను పట్టుకునేందుకు స్థానికులు కాపు కాశారు. ఈసారి దొంగలు స్థానికులకు చిక్కినట్టే చిక్కి తప్పించుకున్నారు. కానీ వారు తెచ్చిన ద్విచక్ర వాహనం అక్కడే వదిలేసి వెళ్లారు. తిరిగి బైక్ కోసం వచ్చిన ఓ దొంగ మాత్రం స్థానికులకు చిక్కాడు. అయితే దొంగతనాలు జరుగుతున్నాయంటూ పలుమార్లు స్థానికులు డయల్ 100కు కాల్ చేసినా పోలీసులు పట్టించుకున్న పాపానపోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుభాష్‌నగర్ డివిజన్ రాంరెడ్డినగర్ ఫాక్స్‌సాగర్ చెరువు సమీపంలో యాగ సత్యనారాయణ శ్రీదుర్గా ఇన్‌ఫ్రా కంపెనీలో ఐరన్ వ్యాపారాన్ని.. ఆ పక్కనే నాగబాబు మహాలక్ష్మి సింధురా ఎంటర్‌ప్రైజెస్ (స్క్రాప్ దుకాణం)ను నిర్వహిస్తున్నాడు. 10 రోజుల కిందట ఈ రెండు గోదాములలో అర్ధరాత్రి దుండగులు చొరబడి సుమారు రూ.8 లక్షల విలువైన వస్తువులను ఎత్తుకెళ్తున్నారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు కాగా.. నిర్వాహకులతో పాటు స్థానికులు దొంగలను పట్టుకునేందుకు నిఘా పెట్టారు. సోమవారం అర్ధరాత్రి మరోసారి దొంగతనానికి వచ్చిన దుండగులను గమనించిన స్థానికులు పట్టుకునేందుకు ప్రయత్నించగా.. ఘటనా స్థలంలోనే ఓ బైక్‌ను వదిలేసి పారిపోయారు. దీంతో బాధితులు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ కోసం వచ్చి..!

దొంగతనం జరిగిన చోట ద్విచక్ర వాహనాన్ని వదిలేసి వెళ్లిన దుండగుల్లో ఒకరు మంగళవారం సాయంత్రం బైక్ కోసం వచ్చి స్థానికులకు చిక్కాడు. బస్తీకి వచ్చిన దుండగులు తొలుత తనకు పని ఇవ్వాలని స్థానికులను కోరాడు. అతడి తీరుపై అనుమానం రావడంతో స్థానికులు పట్టుకొని నిలదీశారు. దీంతో బైక్ కోసం వచ్చినట్టు చెప్పాడు. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి అతడిని వారికి అప్పగించారు.

నవ వధువు ఆత్మహత్యాయత్నం

మణికొండ, జూలై 2: భర్త వేధింపులు భరించలేక ఓ నవవధువు ఆత్మహత్యకు యత్నించింది. ఈ ఘటన నార్సింగి పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సన్‌సీటీకి చెందిన రేణుక, ప్రవీణ్‌కుమార్‌కు మూడు నెలల కిందట వివాహం జరిగింది. పెండ్లి అయినప్పటి నుంచి ప్రవీణ్‌కుమార్ భార్యను వేధిస్తున్నాడు. దీంతో విసిగిపోయిన ఆమె పుట్టింటి వారికి చెప్పినా వారు సర్ది చెప్పి కాపురానికి పంపారు. అయినా భర్త వేధింపులు తగ్గకపోవడంతో మూడంతస్తుల బిల్డింగ్‌పై నుంచి కిందికి దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఈ ఘటనలో రేణుకకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఈ విషయమై మంగళవారం బాధితురాలి కుటుంబసభ్యులు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఓసారి 20.. మరోసారి 30 నిమిషాలు

'కరెంట్ కోతల' నడుమ మేడ్చల్ జడ్పీ సమావేశం

పలుమార్లు కరెంట్ కట్‌తో జనరేటర్ సాయంతో మీటింగ్ నిర్వహణ

జిల్లా సర్వసభ్య సమావేశం సాక్షిగా పాత కాంగ్రెస్ రోజులు

దళితులకు దళిత బంధు పథకం వర్తింపజేసి న్యాయం చేయాలని సభ్యుల డిమాండ్



పదవీ కాలం ముగియనున్న జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, సభ్యులు

మేడ్చల్, జూలై 2(నమస్తే తెలంగాణ): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశానికి కరెంట్ కోతలతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో జడ్పీ సర్వసభ్య సమావేశాన్ని జనరేటర్ సాయంతో నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చింది. జిల్లా సర్వసభ్య సమావేశం సాక్షిగా పాత కాంగ్రెస్ రోజులు గుర్తుకు వచ్చేలా జనరేటర్ వాడినట్లు చర్చనీయాంశమైనది. సభ ప్రారంభానికి ముందు 20 నిమిషాలు, మరోసారి 30 నిమిషాలపాటు కరెంట్ కోతలతో సభకు అంతరాయం ఏర్పడటంతో సభ్యులు ఇబ్బందులుపడ్డారు. మేడ్చల్ జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. సభ నిర్వహణకు జనరేటర్ వినియోగించడంపై జడ్పీ సీఈవో దిలీప్‌కుమార్ వివరణ కోరగా, జడ్పీ కార్యాలయంలో కరెంట్ ఫీజు సమస్య ఉన్నందున జనరేటర్‌ను వినియోగించినట్లు పేర్కొన్నారు.

దళితబంధు పథకం వర్తింపజేయాలి : సభ్యుల డిమాండ్

దళితులకు దళితబంధు పథకం వర్తింపజేసి న్యాయం చేయాలని సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన అర్హులందరికీ అసలు దళితబంధు పథకాన్ని వర్తింపజేస్తారా? లేదా? అని ప్రశ్నించారు. దళితబంధు పథకాన్ని జిల్లాలోని నియోజకవర్గానికి 1100 మందిని ఎంపిక చేసినట్లు జడ్పీ ప్రగతి నివేదిక పుస్తకంలో పొందుపరిచి ఉందని జడ్పీ వైస్ చైర్మన్, డీసీఎంస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు దళితబంధును ఎందుకు అందించడంలేదని ప్రశ్నించగా, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినందున ప్రస్తుతం దళితబంధు పథకంపై ప్రభుత్వం స్టేటస్‌కో పెట్టిందని జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి సభ్యులకు వివరించారు. మరి జిల్లా ప్రగతి నివేదికలో ఎందుకు పొందుపరిచారని ప్రశ్నించారు. జడ్పీ ప్రగతి నివేదిక బుక్‌లో అన్ని తప్పులే ఉంటున్నాయని సభ్యులు ఆరోపించారు. అనంతరం, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేశ్, సభ్యులు అనిత, హరివర్ధన్ రెడ్డి, శైలజ, ఎంపీపీలు హరిత, ఎల్లుబాయి, ఏనుగు సుదర్శన్‌రెడ్డిలను ఎమ్మెల్యే మల్లారెడ్డి ఘనంగా సన్మానించారు.

జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాం..

మేడ్చల్ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాం. మంగళవారం మేడ్చల్ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీపీల పదవీ కాలం ముగుస్తున్నందున జిల్లా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశాం. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు అభినందనలు. ఇలాగే జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలి.

- జడ్పీ చైర్మన్, శరత్ చంద్రారెడ్డి

సమస్యల్లేని జిల్లాగా తీర్చిదిద్దాం..

ఐదేండ్లలో మేడ్చల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా కొనసాగినప్పుడే జిల్లాను సమస్యలు లేని ఖిల్లాగా తీర్చిదిద్దాం. ప్రతి గ్రామంలోనూ అన్ని వసతులు కల్పించాం. అభివృద్ధి నిమిత్తం సేవలందించిన ప్రజాప్రతినిధులకు అభినందనలు. జిల్లాను మున్ముందు మరింత అభివృద్ధి చేద్దాం.

- మల్లారెడ్డి, ఎమ్మెల్యే, మాజీ మంత్రి

తమిళ నాడు విధానాలపై.. ఆర్టీఏ అధికారుల అధ్యయనం

సిటీబ్యూరో, జూలై 2 (నమస్తే తెలంగాణ): తమిళనాడులో ట్రాన్స్‌పోర్ట్ అధికారులు అవలంబిస్తున్న విధానాలపై తెలంగాణ రవాణా శాఖ అధికారుల బృందం చేపట్టిన అధ్యయనం మంగళవారం ముగిసింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్, ఉప్పల్ ఆర్టీఓ ఎన్.వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగ్లి శ్రీనివాస్ కలిసి మీనంబాకం ఆర్టీఓ కార్యాలయాన్ని సందర్శించారు. వాహన్, సారథి పోర్టల్ ద్వారా వాహనదారులకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. వీరి వెంట తమిళనాడు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సురేశ్, ఆర్టీఓ సంపత్, శ్రీధర్, ఎంవీఐలు కావేరి, కార్తిక్ తదితరులు ఉన్నారు.

సేంద్రియ పద్ధతులే మేలు

వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

వ్యవసాయ యూనివర్సిటీ, జూలై 2 : సాగులో విప్లవాత్మక మార్పులు అవసరమని అందుకనుగుణంగా వనరులు కల్పించడంలో భాగమే ఈ-ఫర్టిలైజర్ పరీక్ష ల్యాబ్‌అని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రూ.7.90 కోట్లతో నూతనంగా నిర్మించిన మట్టి, విత్తనాలు, ఫర్టిలైజర్ పరీక్ష ల్యాబ్‌ల నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రంగారెడ్డి కలెక్టర్ శశాంకతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఇప్పటికీ అక్కడక్కడ మూస పద్ధతిలో సాగు చేసి నష్టాల బారిన పడుతున్నారని.. వారు సేంద్రియ పద్ధతులను అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ సేంద్రియ పద్ధతులను వాడి అధిక దిగుబడిని పొందాలన్నారు. రైతులు మట్టి, భూసార పరీక్షలు చేసుకునేందుకు ఈ ల్యాబ్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

పేరెంట్స్.. జరభద్రం..!

సిటీబ్యూరో, జూలై 2 (నమస్తే తెలంగాణ): స్కూల్ పిల్లలను పరిమితికి మించి ఎక్కిస్తున్న వాహనాలపై ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసు అధికారులు సంయుక్తంగా మంగళవారం తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆరు స్కూల్ బస్సులు, పరిమితికి మించి బడి పిల్లలను ఎక్కిస్తున్న ఐదు ఆటో రిక్షాలు, రెండు ఇతర రాష్ట్ర వాహనాలను సీజ్ చేసినట్టు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సి.రమేశ్ తెలిపారు. స్కూల్ పిల్లలను తీసుకెళ్లే ఆటోలు, విద్యా సంస్థల వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడం ద్వారా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలని, వాహనాల్లో పరిమితి మించి విద్యార్థులు ఉండకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు.

ఎల్లంపల్లిలో తొలగిపోతున్న అత్యవసర పంపులు!

వరద తాకిడితో గోదావరి జలాల తరలింపులో జల మండలికి ఉపశమనం

సిటీబ్యూరో, జూలై 2(నమస్తే తెలంగాణ): గోదావరి జలాల తరలింపులో జల మండలికి ఉపశమనం దొరికింది. ఎల్లంపల్లిలో నీటి నిల్వలు తగ్గడంతో అత్యవసర పంపింగ్ ద్వారా 15 పంపులు ఏర్పాటు చేసి 11 పంపులతో ఎత్తిపోసి నీటిని అప్రోచ్ ఛానల్‌లోకి తరలిస్తున్నారు. నగరానికి రోజూ 163 ఎంజీడీల నీటిని తరలిస్తున్నారు. అయితే, గడిచిన కొన్ని రోజులుగా గోదావరి పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో ఎల్లంపల్లిలోకి వరద నీరు వచ్చి చేరుతున్నది. వరద తాకిడి మొదలు కావడం, మంగళవారం 3200 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో వచ్చి చేరడంతో క్రమక్రమంగా అత్యవసర పంపులను జల మండలి అధికారులు ఎత్తివేస్తున్నారు. కడెం ప్రాజెక్టుకు వరద తాకిడి భారీగా నెలకొంటే ఉన్న మోటార్లను ముందస్తుగానే తొలగించి అత్యవసర పంపింగ్‌నకు స్వస్తి పలకనున్నారు. ప్రస్తుతం, ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 139.75 మీటర్లకు పెరగడంతో మంగళవారం ఐదు పంపులను తొలగించి అత్యవసర పంపులను తొలగించారు. వరద తాకిడికి బట్టి రాబోయే రెండు, మూడు రోజుల్లో పూర్తిగా అత్యవసర పంపింగ్‌కు తొలగిస్తామని ట్రాన్స్‌మిషన్ విభాగం సీజీఎం దశరథ్ రెడ్డి తెలిపారు.

నీట్‌పై విచారణ జరిపించాలి

చిక్కడపల్లి, జూలై 2: నీట్ పరీక్షను రద్దు చేసి సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించి పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని మంగళవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేశ్ యాదవ్ అధ్యక్షతన అఖిల పక్ష విద్యార్థి సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహించిన ఏజెన్సీని రద్దు చేసి ప్రశ్నా పత్రాల లీకేజీలకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పత్రం లీకేజీ ఘటనలో కేంద్రంలోని బీజేపీ నేతల హస్తం ఉందనే ప్రధాని మోదీ నోరు విప్పడం లేదని ఆరోపించారు. ఈ నెల 4న ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, కనకాల శ్యామ్ కుర్మ, విద్యార్థి సంఘాల నాయకులు ఆజాద్, అరుణ్ పాల్గొన్నారు.

ప్రయాణికుడి బ్యాగులోంచి రూ.12 లక్షలు చోరీ

చివ్వెంల, జూలై 2: ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి బ్యాగులోంచి గుర్తుతెలియని వ్యక్తులు రూ.12 లక్షలు చోరీ చేసిన ఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంజలూరు శివారులో సోమవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన కొల్లి శివకుమార్ కూతురు మోహినీప్రియ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నది. ఆమె తన తల్లిదండ్రులకు హైదరాబాద్‌లోని కన్సల్టెంట్ ద్వారా రూ.12 లక్షలు పంపించింది. వాటిని తీసుకునేందుకు శివకుమార్ ఆదివారం హైదరాబాద్ వచ్చాడు. డబ్బులు తీసుకొని తిగిరి అర్ధరాత్రి 12 గంటలకు దాసరి ట్రావెల్స్ బస్సులో విజయవాడ బయల్దేరాడు. మార్గమధ్యలో సోమవారం తెల్లవారుజామున 3.46 గంటల సమయంలో గుంజలూరు శివారులోని సాయికృష్ణ హోటల్ వద్ద బస్సు ఆగింది. శివకుమార్ బస్సు దిగి కాలకృత్యాలు తీర్చుకొని బసెక్కి బ్యాగులో చూడగా రూ.12 లక్షలు కనిపించలేదు. బస్సు మొత్తం వెతికినా డబ్బులు లభించకపోవడంతో వెంటనే చివ్వెంల పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

HOME TUITIONS

★ Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 7 జులై-అమరనాథ్ + నవదేవి, 20 సెప్టెంబర్-చార్‌ధామ్, 5 అక్టోబర్ మరియు 6 నవంబర్-కాశీయాత్ర, 10 డిసెంబర్-రామేశ్వరం @ 9908844377. NT-339527

PLOT FOR SALE

★ VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★ TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★ మీ పిల్లల బంగారు భవిష్యత్ కొరకు... అతి తక్కువ ధరకే ప్లాట్... నెల EMI పద్ధతిలో... 1 గుంట భూమి రూ. 2,40,000/-, స్పాట్ రిజిస్ట్రేషన్, జీడిమెట్ల రామాలయం దగ్గరలో, యాదగిరిగుట్ట @ ఆలేరు. Cont: 8179608180. NT-325859

PLOT FOR SALE

★ అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★ బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★ 101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★ FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

★ గజం: 2,500/-కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్స్ రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 9666695886. NT-326005

FLAT FOR SALE

★ 39 Lakhs only Nagole & Boduppal East & West Facing 2BHK & 3BHK 1000, 2000 Sft. in Prime Location, Car Park. Avail. Ph: 6309345838, 9502937289. NT-328267

CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

WANTED

★ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు అనుభవం కలిగిన మార్కెటింగ్ మేనేజర్స్/టీమ్ లీడర్స్ Male/Female కావలెను. Age: 20 yrs. above. సంప్ర: 9885760766. NT-326011

★ అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్, వార్డ్ బాయ్స్, ఆయాస్ కావలెను. M/F, D/N స్పాట్ జాయినింగ్, ఎల్.బి.నగర్, హస్తినాపురం, బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం ఏరియాలలో. 8106220510, 8367511960. NT-326008

★ రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 90003333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఫోన్: 9603849814, 6305680989. NT-326016

WANTED

★ అజీజ్ నగర్ సమీపాన ఉన్న ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్లు, డైనింగ్ సూపర్‌వైజర్లు, హెల్పర్లు, స్వీపర్లు కావలెను. Ph: 9849079995, 9848503670. NT-328270

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16K to 18K ఏజెంట్ కమీషన్ 6K. 9640258899, 9640468899. NT-325755-All

CHANGE OF NAME

★ I, C ANIL, S/o. S Chandrasekhar Reddy, R/o. 7-5-TE0003/A/1, Plot 185, Teachers Colony, Gurramguda, Hyderabad-501 510 have Changed My Name to A ANIL REDDY for all future purposes. NT-326017

★ I, MEENIGA RAKESH REDDY, S/o. Meeniga Rama Narayana Reddy, R/o. M Rama Narayana Reddy, 3-6, Racherla, Prakasam, Andhra Pradesh, Pincode-523 368 have Changed My Name to MEENIGE RAKESH REDDY. NT-3998

★ I, MAHALAKSHMI NAGABHUSHANA PRATYUSHA KOLAVENNU, W/o. Srivathsa Kolavennu, # Plot No. 58, Vikaspuri Colony, Near AG Colony, ESI, Erragadda, Hyd-38, T.S. I have Changed My Name as MLNB PRATYUSHA MUSUNURI. NT-333826

★ I, DUDEKULA KAMAL BI, W/o. Late Ex Nk Sahik Thummal Sahib, H.No. 1-1276, Main Road, Ardhaveedu Village & Mandal, Prakasam Dist., Andhra Pradesh. My Name was Recorded in My Husband Records as KAMAL BI and Date of Birth not Recorded DUDEKULA KAMAL BI and KAMAL BI is one person only and My Date of Birth is 01/01/1948. NT-325862

LOST

★ I, PATLORI SAMPRITHA, D/o. Patlori Srinivas Reddy, H.No. 2-67/A/B - 501, Bhel R&D Co-Op. apartment, Petbasheerabad, Medchal-Malkajgiri (D). Lost My Original Passport No. W8746406 on 24/06/2024 travelling from Kompally to BHEL RC Puram. If anybody found, Call: 7032292224. NT-97810

★ I, VENKATAMMA, W/o. Late Yellaiah, R/o.1-9-1113/27/402, Nagamaiahkunta, VST Road, Vidya Nagar, Hyderabad-20. Lost My Original Passport No. U7569260 while I am cleaning & shifting house. If found, please Cont: 9866372036. NT-327676

★ I, GURVINDER SINGH SETHI, R/o. Sandeep Vihar, Kannamangala, Bangalore, Owner of Plot No. 19, Block (A), Survey No 113 (Part), Ayyappa Nagar, Rampally Village, Kesara Mandal, Ranga Reddy District (Telengana). I hereby declare that I have Lost the Original Link Sale Deed Document No. 6081 of 1989 of My above owned property. In this regards I have lodged a complaint vide Lost Report No. 1125642/2024 at Bangalore. If anyone finds the said Document, kindly return or Contact me at: 9007067546. NT-97815

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/- పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, HO-2-4-651, 1ST, 5 & 6, Krishnapuram, Rd. No.12, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, సికింద్రాబాద్ : 9182777202 | అమీర్‌పేట్, పెద్దమ్మ : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L. : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పోలీసులకు భయపడి.. పురుగుల మందు తాగాడు!

బాచుపల్లి పీఎస్ పరిధిలో కలకలం

అతడు పీఎస్‌కే రాలేదంటున్న ఇన్‌స్పెక్టర్

రాజేశ్ నుంచి వివరాలు తీసుకుంటున్న ఎస్ఐ సంధ్య

దుండిగల్,జూలై 2: దొంగతనం కేసులో పోలీసులకు భయపడిన ఓ వ్యక్తి పోలీస్‌స్టేషన్ వద్ద మొక్కలకు వేసే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించింది. బాధితులు, ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రాజేశ్, సుధ దంపతులు. 2022లో నగరానికి వచ్చి బాచుపల్లి పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ ఎదురుగా ఉన్న సత్యం వ్యాలీ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తూ అక్కడే ఉంటున్నారు. సుధ తమ్ముడు తాతారావు, అతడి భార్య లక్ష్మి సైతం జయదీపిక ఎస్టేట్స్‌లో వాచ్‌మన్‌గా చేరి, అక్కడే ఉంటున్నారు. తాతారావు భార్య లక్ష్మి, రాజేశ్ భార్య సుధ తాము ఉంటున్న అపార్ట్‌మెంట్లలోని వేర్వేరు ఫ్లాట్లల్లో పనిచేస్తున్నారు. లక్ష్మి జయదీపిక ఎస్టేట్స్, నిత్యధరహాస్(ఎన్‌డీ) అపార్ట్‌మెంట్‌లోని జీ 2 ఫ్లాట్‌లో